# FIRST TERM SUMMATIVE ASSESSMENT

# (APR '2010 – SEP '2010) SEPTEMBER 2010

# SAMPLE QUESTION PAPER

# CLASS — X

# SUBJECT —TELUGU

**Time : 3 Hrs.** **Max. Marks — 80**

---

భాగం ' ఎ '

**1.** కింది గద్యాంశాన్ని చదివి దిగువ నీయబడిన సమాధానాల్లో సరైన దానిని ఎన్నుకొని రాయండి. 5 x 2 = 10

ఇరవయ్యవ శతాబ్ది ప్రారంభం నుండి దాదాపుగా పాతిక సంవత్సరాలకు పైగా తెలుగు నాటకములు వ్రాసి విద్యాధికులను అలరించినవారు పానుగంటి లక్ష్మీనరసింహారావుగారు. నాటక శిల్పమును గూర్చి, నాటక ప్రదర్శనములను గూర్చి కొన్ని ఖచ్చితమైన అభిప్రాయములతో ప్రౌఢ నాటక సాహిత్యమును సృష్టించుట పానుగంటి విశిష్టత. వీరినాటకములలో రాధాకృష్ణ, విప్రనారాయణ, కంఠాభరణము, సరస్వతి రంగస్థలముపై ప్రదర్శింప బడినవి. సజీవ పాత్ర చిత్రణ, చక్కని రసనిర్వహణ, హాస్యవైభవము వీరి నాటకములను ఆహ్లాదదాయకములుగా చేసినవి. వీరి నాటకములలో చాలా భాగము పఠన పాఠ్యములకు కూడా పనికి వచ్చు సాహిత్య భాగములగుట గమనార్హము. పానుగంటి నాటకములకు నాంది, ప్రస్తావనలు వ్రాసి ఇచ్చిన కూచి నరసింహము కూడా రెండు నాటకములకు కర్త. అవి శిల్ప సుందరములై పానుగంటి వారి పద్ధతులను పుణికి పుచ్చుకొన్నవి. వనవాసి, రూపలత అన్నవి ఆ నాటకములు.

ఈ శతాబ్ది ఆరంభము నుండి వచ్చిన నాటకములలో అత్యధిక భాగము సంగీతమునకు ప్రాధాన్యమిచ్చినవి. ప్రేక్షకుల అభిరుచి, నాటక సమాజ సభ్యుల గాన కళా ప్రీతివల్ల కవులు కూడా సంగీతమునకే ప్రాధాన్యమిచ్చిరి. పానుగంటి వారొక్కరు మాత్రం బాహాటముగా దీనిని వ్యతిరేకించిరి.

ప్రశ్నలు: –

**i.** పానుగంటివారి రంగస్థలంపై ప్రదర్శింపబడ్డ రెండు నాటకాలు.

అ) వనవాసి, రూపలత    ఆ) హరిశ్చంద్ర, శ్రీకృష్ణ తులాభారం

ఇ) రాధాకృష్ణ, విప్రనారాయణ    ఈ) విప్రనారాయణ, రూపలత

ii. పానుగంటివారు దేనిని వ్యతిరేకించారు?

అ) నాటకాన్ని　　ఆ) సంగీతాన్ని
ఇ) పద్యాన్ని　　ఈ) సినిమాని

iii. పానుగంటివారు ఏ శతాబ్దానికి చెందినవారు?

అ) 19 ఆ) 20　　ఇ) 21　　ఈ) 18

iv. కూచి నరసింహంగారు రచించిన నాటకాలు.

అ) కంఠాభరణము, సరస్వతి　　ఆ) విప్రనారాయణ, రూపలత
ఇ) రూపలత, రాధాకృష్ణ　　ఈ) వనవాసి, రూపలత.

v. పానుగంటివారి నాటకాలు ఎలా ఉంటాయి?

అ) ప్రౌఢముగా　　ఆ) రౌద్రముగా
ఇ) వ్యంగ్యముగా　　ఈ) భయానకంగా

భాగం ' బి '

2. కింది సూచించిన పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి.　　1 x 6 – 6

విజయవాడలో నివసిస్తున్న హరి తమ ప్రాంతంలోని ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను గురించి పత్రికా సంపాదకునకు లేఖ.

3. ఈ కింది వాటిలో ఏదేని ఒక దానిని గురించి రెండు వందల పదాలకు మించకుండా వ్యాసం రాయండి.　　1 x 8 = 8

i. ఉగ్రవాదం – దేశ భద్రత
ii. నిరుద్యోగ సమస్య
iii. ద్రవ్యోల్బణం
iv. వన్యప్రాణి సంరక్షణ.

## భాగం – ' సి '

**4.** కింది పద్యపాదానికి గణవిభజన చేసి, ప్రశ్నల కింద ఇచ్చిన నాలుగు సమాధానాల్లో సరైన ఒక సమాధానం గుర్తించి రాయండి. **4 x 1 = 4**

"జలరుహనాభుఁడిట్లు రభసంబున నందనపారిజాతముం"

ప్రశ్నలు: –

**i.** పై పద్యపాదం ఏ వృత్త పద్యానికి చెందినది?

అ) ఉత్పలమాల ఆ) చంపకమాల
ఇ) శార్దూలం ఈ) పై మూడూ కావు.

**ii.** యతిమైత్రి, ఎన్నో అక్షరం
అ) 10 ఆ) 11 ఇ) 12 ఈ) 13

**iii.** ఇందులో గల గణములు.

అ) నజభజజజర ఆ) నసజసతతగ
ఇ) మసజసతతగ ఈ) భరనభభరవ

**iv.** పై పద్యపాదంలో ఎన్ని అక్షరాలు ఉన్నాయి?

అ) 19 ఆ) 20 ఇ) 22 ఈ) 21

**5.** కింది సమాస పదాలను చదివి, ప్రశ్నలకింద ఇచ్చిన నాలుగు సమాధానాల్లో సరైన ఒక సమాధానం గుర్తించి రాయండి. **4 x 1 = 4**

**i.** 'పంచపాండవులు' ఏ సమాసం?

అ) ద్విగు సమాసం ఆ) బహువ్రీహి సమాసం
ఇ) రూపక సమాసం ఈ) ద్వంద్వ సమాసం

**ii.** 'సంసార సాగరం' విగ్రహ వాక్యం.

అ) సంసారం యొక్క సాగరం ఆ) సంసారం మరియు సాగరం
ఇ) సంసారమనెడి సాగరం ఈ) సంసారంలో సాగరం

**iii.** ద్విగు సమాస లక్షణం.

అ) ఉభయపదార్థ ప్రాధాన్యం గలది ఆ) అన్యపదార్థ ప్రాధాన్యం గలది
ఇ) సంఖ్యా పూర్వ పదం గలది ఈ) పూర్వపదార్థ ప్రాధాన్యం గలది.

**iv.** మీనములవంటి కన్నులు గలది – ఏ సమాసం?
అ) ద్వంద్వం ఆ) బహువ్రీహి
ఇ) రూపకం ఈ) ద్విగు

**6.** కింది సూత్రం చదివి, ప్రశ్నల కింద ఇచ్చిన నాలుగు సమాధానాల్లో సరైన ఒక సమాధానం గుర్తించి రాయండి. **4 x 1 = 4**

" ఆమ్రేడితము పరంబగునపుడు కడాదుల తొలియచ్చు మీది
వర్ణంములకెల్ల అదంతంబగు ద్విరుక్త టకారంబగు "

**i.** ఆమ్రేడితము అనగా ---

అ) పదాల కలయిక
ఆ) పదాన్ని విడదీయుట
ఇ) ద్విరుక్తము యొక్క పర రూపం
ఈ) ద్విరుక్తము యొక్క పూర్వ రూపం

**ii.** కడాదులు ఏవి?

అ) అది, అవి, ఇది, ఇవి, ఏవి, ఏది
ఆ) కడ, ఎదురు, కొన, చివర, , తుద, తెన్ను
ఇ) ఆమె, ఈమె, అతడు, ఇతడు, వాడు, వీడు
ఈ) కాయ, కారు, తాడు, మోడు, పండు

**iii.** పై సూత్రానికి ఉదాహరణ.

అ) పట్ట పగలు
ఆ) భయపడు
ఇ) సరసపు మాట
ఈ) చిట్టెలుక

**iv.** వర్ణము అనగా
అ) రంగు ఆ) అక్షరము
ఇ) జాతి ఈ) తెగ

7. కింది జాతీయాలలో రెండింటికి అర్థాలు రాసి, సొంత వాక్యప్రయోగం చేయండి. **2 x 2 = 4**

అ) మొసలి కన్నీరు
ఆ) పానకంలో పుడక
ఇ) తేనె పూసిన కత్తి
ఈ) కన్నుల పండుగ

8. కింది సామెతలలో రెండింటికి అర్థాలు రాయండి. **2 x 1 = 2**

అ) పిట్ట కొంచెం కూత ఘనం
ఆ) చల్లకు వచ్చి ముంత దాచినట్లు
ఇ) అత్త మీద కోపం దుత్త మీద చూపినట్లు
ఈ) ముంజేతి కంకణానికి అద్దమేల?

భాగం – డి

9. కింది ప్రశ్నలలో ఒక దానికి జవాబు రాయండి. **1 x 4 = 4**

అ) దోపిడీ అంటే ఏమిటి?
ఆ) చేనేత వారోత్సవాలు ఎందుకు జరుపుకుంటారు?

10. కింది వానిలో ఒక ప్రశ్నకు క్లుప్తంగా జవాబు రాయండి. **1 x 2 = 2**

అ) "చేనేత దృక్పథం" వంటి మాటల్ని ఎలా అర్థం చేసుకోవాలి?
ఆ) బాబాయి తిరిగి రావడం వల్ల చిట్టిలో కలిగిన భావాలేమిటి?

11. కింది వానిలో రెండింటికి అర్థ సందర్భాలు రాయండి. **2 x 3 = 6**

అ) నాతో ఇన్ని బేరాలు లేవు
ఆ) కొండపల్లి బొమ్మలు ఎవరికీ అక్కర లేకుండా పోయాయి.
ఇ) అతనికి ఈ ప్రేమను నమ్మాలో నమ్మరాదో తెలీలేదు.
ఈ) అంత చిత్రంగా ఉంటాయి మన సంబంధ భాంధవ్యాలు.

12. కింది పద్యాలలో ఒక దానికి ప్రతిపదార్థము రాయండి. **1 x 8 = 8**

అ) కొడుకుల బ్రహ్మ విత్తములఁ గోరిన యట్టుల వీరి నల్వురం
బడసితి నిమ్మహాత్ముల నపాయము నొంద కయుండఁ బెంచుచున్
నడపు మటంచు నన్ను ముని నాథుడు మే జనకుండు పంచియి
ప్పుడ యెటయేనిఁ బోయె హుత భుక్ప్రళయంబు దలంప కక్కటా.

ఆ) తలమే బ్రహ్మకునైన నీ నగ మహత్త్వం బెన్న? నేని య్యెడన్
గల చోద్యంబులు చేపు గన్గొనియెదన్ గాకేమి నేఁ దేగెదన్
నళినీ బాంధవ భాను తప్తరవికాంత స్యంది నీహారకం
దళ చూత్కార పరంపరల్ పయిపయిన్ మధ్యాహ్నముం దెల్పెడిన్

**13.** కింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి. **1 x 4 = 4**

అ) " మాతృ వేదన " పాఠం అందించే సందేశం ఏమిటి?
అ) హిమాలయ పర్వతాన్ని గురించి ప్రవరుడు ఏమనుకున్నాడు?

**14.** కింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. **2 x 3 = 6**

అ) విధి కృతము గడవ నేరగ లావే
ఆ) పారపైచితివి మిన్నులు పడ్డ చోట
ఇ) ప్రాణ భయంబున గగనంబున కెగసి చనెను.
ఈ) పయి పయిన్ మధ్యాహ్నమున్ తెల్పెడిన్

**15.** కింది వానిలో ఒక ప్రశ్నకు వ్యాస రూప సమాధానం రాయండి. **1 x 8 = 8**

అ) పార్వతీశం కుటుంబ పరిస్థితులెలాంటివి ?
ఆ) పార్వతీశం రైలు ప్రయాణంలోని ఒక హాస్యస్ఫోరక సన్నివేశాన్ని వివరించండి ?
ఇ) పార్వతీశం బారిష్టరు చదవాలనుకోదానికి కారణాలేమిటి ?

*****************